చైర్మన్ కార్యాలయం
స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్

Rc. No. 208/R & T/Rect.1/2016 తేదీ : 09.03.2017

# పత్రికా ప్రకటన

పోలీసు విభాగంలో యస్‌సిటి సబ్ ఇనస్పెక్టర్ ఆఫ్ పోలీస్ (సివిల్) (పురుషులు, స్త్రీలు) 355 పోస్టులు, రిజర్వు సబ్ ఇనస్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఏ.ఆర్) (పురుషులు, స్త్రీలు) 113పోస్టులకు, రిజర్వు సబ్ ఇనస్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఎస్.ఏ.ఆర్. సిపిఎల్) (పురుషులు) 09 పోస్టులు, రిజర్వు సబ్ ఇనస్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఏ.పి.యస్.పి) (పురుషులు) 209 పోస్టులు, ప్రిజన్స్ అండ్ కరక్షనల్ సర్వీసెస్ డిపార్టుమెంటులో డిప్యూటీ జైలరు (పురుషులు) 16 పోస్టులు, అసిస్టెంట్ మాట్రన్ (స్త్రీలు) 5 పోస్టుల రిక్రూట్‌మెంట్ కోసం స్త్రీ పురుష అభ్యర్థుల నుంచి నోటిఫికేషన్ Rc. No. 208/R & T/Rect.1/2016 తేదీ 17.09.2016న జారీ చేయడం జరిగింది.

2. ఈ కార్యాలయం నుంచి జారీ చేసిన పత్రికా ప్రకటన, తేదీ 6.03.2017లో అభ్యర్థులు పేపర్ 3, పేపర్ 4ల స్కాను చేసిన ఓఎంఆర్ షీట్లను వెబ్‌సైటు నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, 07.03.2017 నుంచి డౌన్‌లోడ్ చేసుకోడానికి అందుబాటులో ఉంటాయని తెలియజేయడం జరిగింది. నాలుగు పేపర్లు అంటే పేపర్ 1 (డిస్క్రిప్టివ్ ఇంగ్లీష్) పేపర్ 2 (డిస్క్రిప్టివ్ తెలుగు), పేపర్ 3 (ఆబ్జెక్టివ్), పేపర్ 4 (ఆబ్జెక్టివ్) నాలుగు పేపర్లలో ఏ పేపరుకైనా లేదా అన్ని పేపర్లకు అభ్యర్థులు వెరిఫికేషన్ కోసం ధరఖాస్తు చేసుకోవచ్చని, ఏదన్నా ఏ.పి.ఆన్‌లైన్ సెంటరు నుంచి వెయ్యి రూపాయల రుసుము ప్రతి పేపరుకు చెల్లించి వెబ్ సైటు recruitment.appolice.gov.in లో వెరిఫికేషను కోసం దాఖలు చేయవచ్చని చెప్పడం జరిగింది. ఈ సదుపాయం 07.03.2017 నుంచి 09.03.2017 సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని చెప్పడం జరిగింది. వెరిఫికేషన్ ఫలితాలను ఎస్సెమ్మెస్ లేదా ఈ మెయిల్ ద్వారా అభ్యర్థికి తెలియజేయడం జరుగుతుంది. వెరిఫికేషన్ తర్వాత మార్కులు పెరిగితే అభ్యర్థి చెల్లించిన ఫీజును రిక్రూట్‌మెంట్ బోర్డు వాపసు ఇస్తుంది.

3. పైన పేర్కొన్న నాలుగు పేపర్లకు సంబంధించి వెరిఫికేషన్ రిక్వెస్టుకు చివరి తేదీ 15.03.2017 సాయంత్రం 5 గంటల వరకు పొడిగించడమైనది.

4. అభ్యర్థుల కోరిక మేరకు రిక్రూట్‌మెంటు బోర్డు డిస్క్రిప్టివ్ పేపర్లు రెండు, అంటే పేపర్ 1 (డిస్క్రిప్టివ్ ఇంగ్లీషు), పేపరు 2 (డిస్క్రిప్టివ్ తెలుగు)ల వెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసిన అభ్యర్థులకు జవాబు పత్రాల స్కాన్ చేసిన కాపీలను, వారికి వచ్చిన మార్కుల వివరాలతో సహా అందించాలని నిర్ణయించడమైనది. ఇద్దరు ఎగ్జామినర్లు వేర్వేరుగా ప్రశ్నాపత్రాలను దిద్దారు. ఆన్సర్ షీట్లపై మార్కులు వేయడం జరగదు. అవార్డు లిస్టు అనబడే ప్రత్యేకమైన పేపరుపై మార్కులు వేస్తారు. ఇద్దరు ఎగ్జామినర్లు ఇచ్చిన మార్కుల సగటును ఆయా ప్రశ్నలకు వచ్చిన మార్కులుగా నిర్ణయించడం జరుగుతుంది. ఇంతకు ముందు చెప్పినట్లు, ఇద్దరు ఎగ్జామినర్లు ఇచ్చిన మార్కుల్లో తేడా 10 మార్కుల కన్నా ఎక్కువ ఉంటే మూడవ ఎగ్జామినర్ ద్వారా దిద్దించడం జరుగుతుంది. ఈ ముగ్గురు ఎగ్జామినర్లు ఇచ్చిన మార్కుల్లో ఎక్కువ మార్కులు వేసిన ఇద్దరి సగటు మార్కులను ఆ ప్రశ్నలకు వచ్చిన మార్కులుగా నిర్ణయించడం జరుగుతుంది.

5. డిస్క్రిప్టివ్ పేపర్లను ఎగ్జామినర్లు దిద్దుతారు, కంప్యూటర్ ద్వారా పేపరు దిద్దడం జరగదు. అందువల్ల ఎగ్జామినర్లు వేసే మార్కుల్లో కొంత తేడా వస్తుంది. అయితే, పూర్తి నిష్పక్షపాతంగా, అన్ని పేపర్లకు ఒకేవిధమైన మార్గదర్శక సూత్రాలు వర్తించేలా జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది. దేశంలో రిక్రూట్‌మెంట్ ఏజన్సీల్లో అందరికన్నా ఉత్తమమైన మార్గదర్శక సూత్రాలను ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూటమ్‌మెంట్ బోర్డు పాటిస్తోంది. డిస్క్రిప్టివ్ పేపర్ల మార్కుల విషయంలో కొన్ని స్వార్థశక్తులు చేస్తున్న అబద్ధపు ప్రాపగాండను నమ్మవద్దని బోర్డు అభ్యర్థులను కోరుతోంది. ఫైనల్ రాతపరీక్ష రాసిన 35,000 మంది అభ్యర్థుల్లో 17000 మందికి మించి పేపర్ 1 ఇంగ్లీషులో పాసయ్యారు. ఇంటర్మీడియట్ బోర్డు వగైరా పరీక్షల్లోను ఉత్తీర్ణతా శాతం ఇలాగే ఉంటుంది. వేర్వేరు పేపర్లను వేర్వేరుగా స్వతంత్ర ఎగ్జామినర్లు దిద్దారు. అందువల్ల ఎలాంటి కోరిలేషన్ కు అవకాశం లేదు.

అభ్యర్థులెవరికైనా రిక్రూట్‌మెంట్ ప్రక్రియ విషయంలో అనుమానాలుంటే బోర్డుకు తమ ఫిర్యాదు పంపవచ్చును. బోర్డుకు ఈ మెయిల్ recruitment.appolice.gov.in ద్వారా ఫిర్యాదు పంపవచ్చును.

అతుల్ సింగ్ ఐ.పి.యస్
చైర్మన్
స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్
ఆంధ్రప్రదేశ్